
నవభూమి
జిల్లా అనుబంధం
07 జూన్ 2025 శనివారం పేజీలు:4
www.epaper.navabhoomi.in



సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు అందించాలని

# రైతుల ధర్నా




**జూలూరుపాడు, జూన్ 6 -నవభూమి:** వానాకాలం సాగు సీజన్ ప్రారంభం అవుతున్న వేళ రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులను సబ్సిడీపై అందించాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం ముందు రైతులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి బానోతు ధర్మ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నట్లు తెలిపారు. రైతే రాజు, రైతు లేనిదే రాజ్యం లేదని, రైతు ఈ దేశానికి వెన్నుముక అని ఎన్నో గొప్పలు చెబుతున్న పాలకులు ఆచరణలో వారి నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను, అలాగే ఏకకాలంలో రూ.2 లక్షల రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇస్తామన్న మాట నిలుపుకోలేకపోయిందన్నారు. రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు నరేశ్, తాటి నరసింహారావు, భూక్య బాలు, నాగేశ్వరావు, బాలకోటి, భావసింగ్, భోజ్య, దశరథ్, పారుపల్లి కృష్ణారావు, ఎట్టి కృష్ణార్జునరావ్, బి.నరేశ్, బానోతు, వీరు, జి.బాలాజీ, వి.కోటియా, ఎన్. మేఘ్య, ఆర్.తిరుమల్ రావు, బి.శీను పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు కంటే

# మెరుగైన ఫలితాలు

**వైరా టౌన్, జూన్ 5:** ప్రైవేటు కంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు మెరుగ్గా ఉన్నాయని ఖమ్మం కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ పేర్కొన్నారు. అందుకని ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రులకు నమ్మకం కల్పించి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. వైరా మండలం నారపనేనిపల్లి ఎంపీయూపీఎస్‌లో గురువారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజతో కలిసి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడారు. పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించామని, ప్రస్తుత సంవత్సరం బడిబాట కార్యక్రమంలో కనీసం మరో 20 మంది విద్యార్థులు నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. గ్రామంలో రిజిస్టర్ ప్రకారం పాఠశాలకు వెళ్లాల్సిన పిల్లలు 56 వరకు ఉంటారని, వీరిలో ఈ సంవత్సరం కనీసం 20 మందిని ప్రభుత్వ పాఠశాలకు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన మన పూర్వీకులందరూ గొప్పస్థాయికి ఎదిగారని గుర్తుచేశారు. పిల్లలను పాఠశాలలకు తరలించడం కోసం 7 సీటర్ ఆటోలను ఉదయం, సాయంత్రం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లిష్ కోర్సు ఏర్పాటు చేస్తున్నామని, ఆరు నెలల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తుందని అన్నారు. కోతుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను ఆదేశించారు. పాఠశాలల్లో 'ఉయ్ కెన్ లెర్న్' అనే ఇంగ్లిష్ ల్యాబ్‌లను వారం రోజుల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. నిరుటి టెన్త్ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల్లో 96 శాతం ఉత్తీర్ణత ఉందని గుర్తుచేశారు. ఖమ్మం జిల్లాలో తక్కువ సంఖ్యలో విద్యార్థులున్న 60 ప్రభుత్వ పాఠశాలలపై ఫోకస్ చేస్తూ ప్రజల్లో నమ్మకం పెంచి ఎక్కువ మంది విద్యార్థులను మళ్లీ వచ్చేలా కృషిచేస్తున్నామని అన్నారు. డీఈవో సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఉమ, రాంబాబు, పంచాయతీ కార్యదర్శి అనూష పాల్గొన్నారు.




# పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

◆ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినవారిపై కఠినచర్యలు తీసుకుంటాం:ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం జూన్ 6 -నవభూమి:** బక్రీద్ పండుగ సందర్భంగా కుల మతాలకు అతీతంగా సోదర భావంతో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో పండుగ వేడుకలను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. త్యాగానికి ప్రతీకగా ముస్లిం సోదరులు జరుపుకొనే బక్రీద్ పర్వదినం కోసం అన్ని భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. మున్సిపల్, వెటర్నరీ, విద్యుత్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, అసౌకర్యం కలగకుండా ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రజలు శాంతియుతంగా, సంతోషంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులకు సహకరించాలని తెలిపారు. ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక ప్రార్థన కార్యక్రమాల సమయాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఇప్పటికే ప్రధాన కూడళ్లలో పోలీస్ పికెట్లు, పోలీసుల పర్యవేక్షణ, నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా పరిధిలో పశువుల అక్రమ రవాణా నివారించడానికి, చట్ట విరుద్ధ చర్యల కట్టడికి ప్రత్యేక చెక్ పోస్టులను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. పాడి ఆవులను, లేగ దూడలను క్రయవిక్రయాలు జరపరాదని పేర్కొన్నారు. ప్రధానంగా నిబంధనలకు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకోరావద్దని, చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మత సామరస్యానికి భంగం కలిగించే దురుద్దేశంతో విచక్షణ మరచి జనం మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో వచ్చే వదంతులను ప్రజలేవరూ నమ్మవద్దని అన్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, తదితర సామజిక మాద్యమాల పోస్టులను పర్యవేక్షించేందుకు పోలీస్ సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ఐటి టెక్నికల్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తుందని తెలిపారు. ఎలాంటి అనుమానాలు, సందేహాలు ఉంటే జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని కోరారు. పోలీసు యంత్రాంగం 24 గంటలు అప్రమత్తమై ఎలాంటి సంఘటనైనను ఎదుర్కొనే విధంగా ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 నకు,స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఇప్పటికే పలుమార్లు పోలీస్ స్టేషన్ల వారిగా హిందు, ముస్లిం మత పెద్దలు, ఇతర అధికారులతో కలిసి శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లింకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లా వ్యాప్తంగా పోలీసుల విస్తృత తనిఖీలు



# యోగ వల్ల శారీరకంగా మానసిక ఆరోగ్యం కోసం





**తిరుమలయపాలెం జూన్ 6 -నవభూమి:** 11 వ అంతర్జాతీయ యోగా %ఝఎ% దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా ఖమ్మం జిల్లా ఆయుర్వేదిక్ వైద్యాశాల వారి ఆధ్వర్యంలో యోగా శిక్షకులు ఎన్ .శ్రీకాంత్, టి .ప్రసన్న, ఎంఎన్ఓ పి .క్రాంతికుమార్ టీటీడీసీ ఖమ్మం లో ల్యాండ్స్ %డ% సెర్వేయెర్స్ డిపార్ట్మెంట్ వారు సెర్వేయెర్స్ కి టీటీడీసీ నందు ట్రినింగ్ ఇస్తున్న జిల్లా అధికారి ఏడి శ్రీనివాసులు,మరియు శిక్షన పొందుతూన్న 80 మంది కి యోగా వల్ల ఉపయోగాలు తెలియజేసి, వారితో యోగా చేయించినారు

# ఇల్లెందులో విత్తన షాపుల తనిఖీ



**ఇల్లెందు టౌన్ జూన్ 6 -నవభూమి:** జిల్లా వ్యవసాయాధికారి బాబురావు శు క్రవారం ఇల్లందులో విత్తన షాపులను విస్తృతంగా తనికీలు చేశారు. బిటి 3 విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని, వాటిని ప్రభుత్వం నిషేదించిందని అన్నారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు అమ్మాలని, గరిష్ఠ ధర మించి అమ్మకూడదని, రైతులకు రశీదు ఇవ్వాలని అన్నారు. జిల్లాలో అన్నిరకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. నిభందనలు పాటించని డీలర్లపై కఠిన చర్యలుంటాయని అన్నారు. పచ్చిరొట్ట విత్తనాలు కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ తనిఖీలో మండల వ్యవసాయాదికారి సతీష్, జిల్లా టెక్నికల్ ఏవో సాయినారాయణ తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ సదస్సులతో రైతు సమస్యల పరిష్కారం:తాసిల్దార్

**ఎర్రుపాలెం,జూన్ 6 -నవభూమి:** ప్రభుత్వం రైతు సమస్యలపై నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులతో రైతు సమస్యలు పరిష్కారం అవుతాయని తాసిల్దార్ ఎం ఉషా శారద అన్నారు.భూభారతి రైతు సదస్సులను శు క్రవారంమండలపరిధిలోని రాజుపాలెం ,గట్లగౌరవరం గ్రామపంచాయతీ కార్యాల యాల వద్ద నిర్వహించారు.రాజుపాలెం రైతు సదస్సు ఆర్ఐ రవికుమార్,యుడి సి శిరీష ల ఆధ్వర్యంలో నిర్వహించగా 117 దరఖాస్తులు అందాయని,గట్ల గౌరవరం గ్రామంలో ఆర్ఐ రాజశేఖర్,ఏఎస్ఓ జాన్ దర్గ సాహెబ్ ఆధ్వర్యంలో నిర్వహించగా 17 దరఖాస్తులు అందాయని ఈ రైతు సదస్సులో జమలాపురం రెవెన్యూ కు సంబంధించి 98 దరఖాస్తులు కూడా అందినట్లు మొత్తం 232 దరఖాస్తులు వచ్చినట్లుఆర్ఐ రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది ఆనంద్,నరేష్ బాబా,మాజీ ప్రజాప్రతి నిధులు,ఆయా రెవెన్యూ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# జిల్లా వ్యాప్తంగా పోలీసుల విస్తృత తనిఖీలు





**ఖమ్మం క్రైం, జూన్ 6 -నవభూమి:** బక్రీద్ పండుగ ను కులమతాలకు అతీతంగా సోదర భావంతో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు.త్యాగానికి ప్రతీకగా ముస్లిం సోదరులు జరుపుకొనే బక్రీద్ పర్వదినం కోసం పోలీస్ అధికారులు అన్ని భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. మున్సిపల్, వెటర్నరీ,విధ్యుత్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుని ఎలాంటి అవాంఛనీయ ఘనటలు, అసౌకర్యం కలగకుండా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులతో సహకరించాలని తెలిపారు. సామూహిక ప్రార్ధనల సమయాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఇప్పటికే ప్రధాన కూడళ్ళలో పోలీస్ పికెట్లు, పోలీసుల పర్యవేక్షణ, నిఘా వ్యవస్థను అప్రమత్తం చేశామన్నారు.అదేవిధంగా మసీదు, దేవాలయం,చర్చి ల వద్ద సీసీ కెమెరాలు పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో పశువులు అక్రమ రవాణా నివారించడానికి, చట్ట విరుద్ధ చర్యల కట్టడికి ప్రత్యేక చెక్ పోస్ట్ పాయింట్స్ లు ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. పాడి ఆవులను, లేగా దూడలను క్రయవిక్రయాలు జరపరాదని పేర్కొన్నారు. ప్రధానంగా నిబంధనలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభధ్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకోరావద్దని, చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు వుంటాయని అన్నారు.మత సామరస్యానికి భంగం కలిగించే దురుద్దేశంతో విచక్షణ మరచి జనం మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో వచ్చే వదంతులను ప్రజలేవరూ నమ్మవద్దని అన్నారు. ఫేస్‌బుక్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్, తదితర సామజిక మాద్యమాల పోస్టులను పర్యవేక్షించేందుకు పోలీస్ సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ఐటి టెక్నికల్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తుందని తెలిపారు. ఎలాంటి అనుమానాలు, సందేహాలు ఉంటే..జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని కోరారు. పోలీసు యంత్రాంగం 24 గంటలు అప్రమత్తమై ఎలాంటి సంఘటనైనను ఎదుర్కొనే విధంగా ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100ను, స్ధానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో.. నిర్వహించేందుకు ఇప్పటికే పలుమార్లు పోలీస్ స్టేషన్ల వారిగా హిందు, ముస్లిం మత పెద్దలు, ఇతర అధికారులతో కలిసి శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించి హింసకు తావులేకుండా పోలీసు అధికారులు తీసుకునే చర్యలకు పూర్తి సహాయ సహకారం అందిస్తారని అకాంక్షించారు.ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, రోడ్ల మీద ట్రాఫిక్ జామ్ లు ఏర్పడకుండా, ఇతర సాధారణ ప్రజలు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.





## గ్రామీణ ప్రాంతంలో డాక్టర్ కొలిశెట్టి నరేష్ చేస్తున్న

# సేవలు అభినందనీయం

**ఏనుకూరు, జూన్ 6 -నవభూమి:** డాక్టర్ కొలి శెట్టి నరేష్ తన హాస్పిటల్ లో ఎంబీబీఎస్ డాక్టర్ని నియమించి గ్రామీణ ప్రాంతంలో పేదలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్ అన్నారు. శుక్రవారం ఏన్కూరు లో కొలిశెట్టి నరేష్ ఏర్పాటుచేసిన గాయత్రి హాస్పిటల్ ను కొత్తగూడెం ప్రముఖ వైద్యులు నాగరాజు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాయత్రి హాస్పిటల్ ద్వారా నరేష్ మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరు సేవా భావాన్ని కలిగి ఉండాలని కోరారు. గ్రామీణ ప్రాంతంలో ఎంబిబిఎస్ డాక్టర్ ఉండటం ఈ ప్రాంత ప్రజలకు సౌకర్య వంతంగా ఉంటుందన్నారు. గాయత్రి హాస్పిటల్ దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు . నరేష్ దంపతులు దాతృత్వంతో అందజేస్తున్న రూ. 30 వేల విలువైన ఎలక్ట్రికల్ వీల్ చైర్ ను కారేపల్లి మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడు లావుడియా సురేష్ కు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు వడ్డే నారాయణ మండల నాయకులు మేడ ధర్మారావు, నవీన్, పూర్ణ కంటి మైసారావు, పటాన్ మజీద్ ఖాన్, నల్లమల శివకుమార్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, లచ్చి రామ్ నాయక్, వీరు నాయక్, లాలు నాయక్, నిమ్మల నాగేశ్వరరావు, పంతగాని నరేష్, ఎంద్రాతి సాయి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

## భూ భారత్ తోనే రైతుల సమస్యల పరిష్కారం

### అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**ఏన్కూరు, జూన్ 6 -నవభూమి:** భూ భారత్ తోనే రైతులు సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు . శుక్రవారం భగవాన్ నాయక్ తండాలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల కోసం రూ 350 కోట్లు నెల నెల ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు దశలవారీగా అర్హులందరికీ అందజేస్తామని చెప్పారు. భూ భారతితో రైతుల సమస్యలు పూర్తిగా పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజన గిరిజనేతర్ల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పేదల సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. ఈ రెవెన్యూ గ్రామ సభలో తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, ఎంపీడీవో జి వి ఎస్ నారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర కుమార్, మండల నాయకులు మేడ ధర్మారావు, పూర్ణ కంటి మైసారావు, తాళ్లూరి నవీన్ గుగులోత్ శోభన్ నాయక్,లచ్చిరాం నాయక్, వీరు నాయక్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, భూక్యాలాలు నాయక్, ముక్తి వెంకటేశ్వర్లు, నల్లమల శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిరంతర ప్రక్రియ:కాంగ్రెస్ నేత నరేష్ రెడ్డి

**తిరుమలాయపాలెం జూన్ 6 -నవభూమి:** ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ నిరంతరంగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గ్రామసాయం నరేష్ రెడ్డి అన్నారు శుక్రవారం శుభలేఖ గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఆయన చేతల మీదుగా నిలపట్టాలను అందజేశారు అనంతరం లబ్ధిదారుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇండ్ల నిర్మాణం చేపట్టుకొని పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ గృహాలకు ప్రభుత్వం ఉచిత ఇసుక కూపన్లు ఇస్తుందని ఆయన ఈ సందర్భంగా లబ్ధిదారులకు తెలియజేశారు ప్రతి ఒక్క ఇంటి నిర్మాణానికి పది టిప్పుల ఇసుకను ఫ్రీగా ఇస్తుందని ఆయన అన్నారు లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండాలని చెప్పారు. ఇందిరమ్మ గృహం మంజూరు గాని వారు ఎవరు కూడా బాధపడవద్దని రాబోయే నెలలో రెండో విడత ఇందిరమ్మ గృహాలు మంజూరు అవుతాయని ఆయన వారికి వివరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పోగుల కరుణ పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ సైదులు గంట రాజ్కుమార్ కందసిరి శ్రీనివాస్ మాజీ స్కూల్ చైర్మన్ భువనగిరి రమేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు





### ఉబ్బసానికి చేప ప్రసాదంతో

# ఉపయోగం నిల్

- ఉబ్బస వ్యాధిగ్రస్తులకు శాస్త్రీయ వైద్యం ప్రభుత్వ కర్తవ్యం
- జెవివి రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రముఖ వైద్యుల ఉద్ఘాటన




**ఖమ్మం, జూన్ 6 -నవభూమి:** ఉబ్బసానికి చేప ప్రసాదం వల్ల ఎలాంటి ఉపయోగమూ లేదని, దీని వల్ల అనేక దుష్ఫలితాలు ఒనగూరుతాయని ఖమ్మానికి చెందిన ప్రముఖ వైద్యులు పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలోని యుటిఎఫ్ కార్యాలయంలో చేపప్రసాదం-ఉబ్బసానికి ముందు కాదు' అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రముఖ వైద్యులు సి.భారవి, ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్పివి గణేష్‌బాబు, కొప్పు ధనమూర్తి, గోపగాని సురేందర్ పాల్గొని ప్రసంగించారు. ఉబ్బసం అనే వ్యాధి చాలా మందికి అనాదిగా ఉందని, సాధారణంగా వేసవి కాలం నుండి వర్షాకాలానికి మారే క్రమంలో అనేక ఎలర్జీలతో పాటు శ్వాస సంబంధమైన ఎలర్జీలు కూడా వస్తుందని, ఉబ్బసం ప్రధానంగా వాయు సంబంధ కాలుష్యాల వల్ల సోకే వ్యాధి అని పేర్కొన్నారు. ఊపిరితిత్తుల్లో తయారయ్యే మ్యూకస్ గొంతు ద్వారా తరచూ రావడం జరుగుతుందన్నారు. ఈ మ్యూకస్ లేదా తెమడను చేప తింటుందనే అపోహ ప్రల్లో నాటుకపోయిందని, దీనిని ఆసరాగా చేసుకుని అనేక ప్రాంతాల్లో చేప ప్రసాదం పేరుతో ఇవ్వడమనేది పెద్దమూఢనమ్మకంగా వక్తలు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర కార్యదర్శి అలవాల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.మోహన్, కె.రామారావు, కోశాధికారి టి.శివన్నారాయణ, సీనియర్ నాయకులు మల్లెంపాటి వీరభద్రరావు, ఎస్వి ఆర్ పురుషోత్తమరావు, టి.రాఘవయ్య, ఆర్.శ్రీరాములు, డాక్టర్ సుబ్బారావు, జిల్లా నాయకులు నామా పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.చేప ప్రసాదంలో శాస్త్రీయత లేదు సి.భారవి, ప్రముఖ వైద్యులు చేప ప్రసాదంలో శాస్త్రీయత లేదని ప్రముఖ వైద్యులు సి.భారవి పేర్కొన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆస్మా అనేది దీర్ఘకాలిక వ్యాధి అని, దీనికి చేప ప్రసాదం ఇవ్వడం వల్ల ఎలాంటి ఉపయోగమూ లేదని అన్నారు. ఈ ప్రసాద పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందించడం సరైంది కాదన్నారు. దీనిపై జెవివి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటివి విరివిగా నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు.చేపప్రసాదంతో ఒక్క శాతమూ ఉపయోగం లేదు ఎస్.వెంకటేశ్వర్లు, ప్రముఖ వైద్యులు ఉబ్బస రోగులకు ఇచ్చే చేపప్రసాదంతో ఒక్క శాతమూ ఉపయోగం లేదని ప్రముఖ వైద్యులు ఎస్.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జెవివి రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేప ప్రసాదంలో శాస్త్రీయత లేదన్నారు. చేప ప్రసాదం తీసుకోవడం వల్ల ఉబ్బసం తగ్గకపోకపోవడంతో పాటు అనేక దుష్ఫలితాలు ఉంటాయన్నారు. ఆస్మాకు దీర్ఘకాలిక వైద్యం ఉందని, ప్రజలు అపోహ పడి చేప ప్రసాదం తీసుకుని అనేక దుష్పరిణామాలకు లోను కావద్దని సూచించారు.చేప ప్రసాదంతో నష్టం కొప్పు ధనమూర్తి, ప్రముఖ వైద్యులు ఉబ్బస రోగులకు ఇచ్చే చేపప్రసాదంతో నష్టం వాటిల్లుతుందని ప్రముఖ వైద్యులు కొప్పు ధనమూర్తి పేర్కొన్నారు. జెవివి రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధి అయిన ఆస్మాకు శాస్త్రీయత ఉన్న మందులు ఉన్నాయన్నారు. చేప ప్రసాదానికి శాస్త్రీయత లేదన్నారు. బతికున్న చేపను నోట్లో వేయడం వల్ల అది కడుపులోకి పోకుండా ఊపిరితిత్తుల్లోకి వెళ్తే ప్రాణాలు పోయే ప్రమాదముందని అన్నారు. దీని వల్ల నష్టమే అధికమన్నారుచేపప్రసాదానికి శాస్త్రీయత లేదు ఎస్పివి కిషోర్‌బాబు, ప్రముఖ వైద్యులు చేప ప్రసాదానికి శాస్త్రీయత లేదని ప్రముఖ వైద్యులు ఎస్పివి కిషోర్ బాబు పేర్కొన్నారు. జెవివి రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేప ప్రసాదం వల్ల జబ్బు తగ్గకపోగా రోగం పెరిగే అవకాశముందన్నారు. ఆస్మాకు ప్రత్యేక ముందు కనిపెట్టారని, ఇది దీర్ఘకాలిక వ్యాధి అని అన్నారు. అశాస్త్రీయమైన మందులు వాడవద్దని సూచించారు. చేపప్రసాద పంపిణీకి ప్రభుత్వం ప్రోత్సహించడం సరైంది కాదని అన్నారు.చేపప్రసాద నష్టాలపై అవగాహన పెంచాలి గోపగాని సురేందర్, ప్రముఖ వైద్యులు చేప ప్రసాదం వల్ల జరిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని ప్రముఖ వైద్యులు గోపగాని సురేందర్ పేర్కొన్నారు. జెవివి నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న జెవివి కార్యక్రమాల వల్ల ప్రసాదానికి వెళ్లే జనాభాను తగ్గించగలిగామన్నారు. ఇంకా అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. శాస్త్రీయత లేని ప్రసాదం వినియోగించడం వల్ల అనేక దుష్ఫలితాలు కలుగుతాయన్నారు.

## ధన్బాద్ గ్రామపంచాయతీలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్

- ఏఏఎం ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా జరిపిన డాక్టర్ సొల్లు ఝాన్సీరామ్

**రుద్రంపూర్ జూన్ 6 -నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ధన్బాద్ గ్రామపంచాయతీలో ఎన్నో ఏళు ్గా ఎదురుచూస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ధన్బాద్ -1 ఏఏఎం హాస్పిటల్ ను డాక్టర్ సొల్లు ఝాన్సీరామ్ ఘనంగా తోటి సిబ్బందితో ప్రారంభోత్సవ%శీ% చేశారు. డాక్టర్ ఝాన్సీరామ్ తన సొంత ఖర్చులతో హాస్పిటల్ ప్రాంగణాన్ని శుభ్రం చేయించి మామిడి తోరణాలు కట్టించి,



ధన్వంతరి స్వామి వారి పటముతో హాస్పిటల్ ప్రవేశం చేశారు. అనంతరం ఏఏఎం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నమస్కారం చేశారు. పాలు పొంగించి , స్వీట్లు ప్రసాదాలు అందరికి పంచిపెట్టారు. తదనంతరం డాక్టర్ ఝాన్సీరామ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ప్రజలను ఆహ్వానించి ఆరోగ్య రిత్యా ఏ సమస్యలున్న ఎటువంటి సమయానైనా తనని సంప్రదించాలని అనునిత్యం మీకు అందుబాటులో తన సిబ్బందితో ఉంటామని ఏ ఏ ఎం లో 14 రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. వచ్చిన స్థానికులతో మీకు ఏమేమి సమస్యలు ఉన్నాయి, ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నారు, ఎంతమంది బాలింతలు ఉన్నారు. ఇలా వివిధ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మా గ్రామానికి డాక్టర్ వచ్చారు అంటూ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకురాలు భూక్య శ్రీదేవి నాయక్, మోతిలాల్, సుజాత, ఆశ, సాల్కు, తులసి, లక్ష్మి మరియు స్థానికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ని త్వరగా ప్రారంభించండి



**మణుగూరు జూన్ 6 -నవభూమి:** మణుగూరు మండలంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ కులాల అఖిలపక్ష సమావేశం బీసీ సంఘం కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షత వహించినటువంటి మాల మహానాడు మండల అధ్యక్షులు వేర్పుల నరేష్, బీసీ సంఘం అధ్యక్షులు వీరంకి వెంకట్రావు గౌడ్ మాట్లాడుతూ పినపాక నియోజకవర్గానికి కేటాయించిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను త్వరగా ప్రారంభించవలసిందిగా స్థానిక పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ని కోరడం జరిగింది ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను త్వరితగతిన ప్రారంభించాల్సిందిగా అన్ని కుల సంఘాలు ఈ సమావేశంలో కోరడం జరిగింది. అన్ని కుల సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెనుగొండ సాంబశివరావు, కే. నరసింహారావు ఆదివాసి సేన అధ్యక్షులు, ఆదివాసి సేన ప్రధాన కార్యదర్శి జే సురేందర్, ప్రసాద్. పి రమేష్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పోడుతూరి కళ్యాణ్, సేవాలాల్ సేన అధ్యక్షులు జి రవికుమార్, జి కవిత, ఏ నిర్మల, ఎస్ నాగభూషణం నాయన బ్రహ్మ సంఘం అధ్యక్షులు, గొల్ల కురుమ సంఘ అధ్యక్షులు కంప రవి,పొదిళ్ల వీరబాబు పూసల సంఘ ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి. కనితి సత్యనారాయణ ఆదివాసి సంఘ అధ్యక్షులు. చిట్టి బలిజ సంఘం అధ్యక్షులు జగన్నాథం, మాల మహానాడు ఉపాధ్యక్షులు వేర్పుల సురేష్ ,నాయి బ్రాహ్మణ సంఘం ఎస్ నాగభూషణం, బానోత్ శాంతి , ముస్లిం మైనార్టీ సంఘం నాయకులు యాకూబ్ అలీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజలకు న్యాయం అందించాలన్న లక్ష్యంతో లాయర్ ప్రవేశ పరీక్ష రాసిన ఎమ్మెల్యే ఆదినారాయణ



**కొత్తగూడెం జూన్ 6 నవభూమి ప్రతినిధి:**అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ న్యాయ రంగం పై ఉన్న ఆసక్తితో శుక్రవారం హైదరాబాద్ లో లాయర్ ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు. ప్రజలకు న్యాయం అందించాలన్న ధ్యేయంతో ఆయన ఈ పరీక్ష రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయ విద్య నాకు చిన్ననాటి నుంచీ ఇష్టం అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు న్యాయపరంగా సహాయం చేయాలన్న ఆలోచనతోనే ఈ నిర్ణయం తీసుకున్నానన్నారు. ఎమ్మెల్యేగా ప్రజల అభివృద్ధికికోసం పని చేయడమే కాకుండా న్యాయ రంగంలోకి ప్రవేశించి మరింత సేవ చేయాలన్న అభిలాషతో ఈ పరీక్ష రాసినట్టు తెలిపారు. సాధారణ ప్రజలకు అండగా నిలబడటమే నా బాధ్యత అని స్పష్టం చేశారు. న్యాయ విద్య ద్వారా మరింత అవగాహన పెంచుకుని ప్రజలకు మంచి చేయాలన్న మంచి ఆలోచనతో ఆయన ముందుకు వెళుతుండటం యువతకు ప్రేరణగా నిలుస్తుంది ప్రజా ప్రతినిధిగా ఉన్నత విలువలతో మార్గదర్శకుడిగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నిలుస్తున్నారు.

# వర్షాలు వస్తుంటే అలుగు నిర్మాణానికి శంకుస్థాపనలా? అన్నవరపు సత్యనారాయణ

**చంద్రుగొండ,జూన్ 6 -నవభూమి:** వానాకాలం సమీపించిన తరుణంలో హడావిడిగా అలుగు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయడంలో ఆంతర్యం ఏంటని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ ప్రశ్నించారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం సీతయ్యగూడెం గ్రామంలోని వెంగళరావు ప్రాజెక్ట్ అలుగు ప్రదేశాన్నితెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాల క్రితం భారీ వర్షాలకు అలుగు పూర్తిగా కొట్టుకుపోవడంతో అధికారికంగా 2,500 ఎకరాలు, పరోక్షంగా మరో 1,500 ఎకరాలకు సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలి

- ఈ విద్యా సంవత్సరం నుండి నవోదయ విద్యాలయం ప్రారంభం
- బడిబాట గ్రామ సభలో కలెక్టర్ జితేష్ వి.పాటిల్





**కొత్తగూడెం జూన్ 6 -నవభూమి:** పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే చేర్పించి వారికి బంగారు భవిష్యత్తును కల్పించడం మనందరి బాధ్యత అని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా కరకగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, అనవసరంగా డబ్బులు ఖర్చు చేసి విద్యను కొనుక్కోవలసిన అవసరం తల్లిదండ్రులకు లేదని సూచించారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలను కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లను చేర్పించి వాటిని బలోపేతం చేయవలసిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం అందిస్తుందన్నారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన, ఉచిత వైద్య పరీక్షలు, అత్యున్నత విద్యార్హత కలిగిన ఉపాధ్యాయులతో విద్యాబోధన వంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని కలెక్టర్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరం కరకగూడెంలోని జవహర్ నవోదయ విద్యాలయాన్ని ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రారంభోత్సవానికి సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి అయ్యాయని, వేరువేరు ప్రదేశాల నుండి ఈ విద్యాలయానికి విద్యార్థులు ప్రవేశం పొందుతారు కావున వారిని కూడా మన సొంత పిల్లల్లాగానే ఆదరించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని, నవోదయ విద్యాలయం ద్వారా దేశంలోనే అత్యంత నాణ్యమైన విద్యను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యార్థినీ విద్యార్థులకు అందుబాటులోకి రావడం మన జిల్లా అదృష్టమని కలెక్టర్ అన్నారు. జవహర్ నవోదయ విద్యాలయ ఏర్పాటు జరుగుతున్న పనులను పరిశీలించి, జూన్ 12 నాటికల్లా అన్ని రకాల పనులు పూర్తిచేసి పాఠశాల ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, కరకగూడెం తాసిల్దార్, జిల్లా అకాడమిక్ కోఆర్డినేటర్ నాగరాజు శేఖర్, కరకగూడెం మండల విద్యాధికారి మంజుల, విద్యాశాఖ ఇంజనీరింగ్ డీఈ, ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకుడు ఇబ్రహీం మరణం

# బాధిత ప్రజలకు తీరనిలోటు

- ఇబ్రహీం ఆశయాలు మహోన్నతమైనవి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని
- ఇబ్రహీంకు ఘననివాళి



**కొత్తగూడెం జూన్ 6 -నవభూమి:** మ: ఆపదలో, కష్టాల్లో ఉన్నవారికి తానున్నానంటూ భరోసా కల్పిస్తూ తాను స్థాపించిన ట్రస్టు ద్వారా అనేక స్వచ్ఛంద సేవాకార్యక్రమాలు నిర్వహించిన ఇబ్రహీం అకాల మృతి బాధాకరమని, బాధిత ప్రజలకు తీరని లోటని ఎమ్మెల్యే,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం పట్టణం, ఖిద్మతే ఇన్సానియల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, బూడిదగడ్డ ఏరియాకు చెందిన కూసుమంచి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. బూడిదగడ్డ బస్తీలో ఇబ్రహీం మృతదేహాన్ని సందర్శించిన కూనంనేని ఘననివాళులర్పించారు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ పేద కుటుంబమైనప్పటికీ ఆపదలో ఉన్నవారికి తనవంతు సహకారాన్ని అందించాలనే సదుద్దేశంతో ట్రస్టును స్థాపించి ట్రస్టు సభ్యుల సహకారంతో అనేక స్వచ్ఛంద సేవాకార్యక్రమాలు నిర్వహించడని, కరోనా కష్టకాలంలో ఉపాధి కోల్పోయిన పేదలను ఆదుకున్నాడని, కరోనా బాదితుల ప్రాణాలు కాపాడేందుకు శక్తివంచన లేకుండా కృషి చేశాడన్నారు, తుఫాను, వరద భాదితులకు సహకారం అందించిందన్నారు. ట్రస్టు సేవలను మారుమూలపల్లెలకు సైతం విస్తరించి పేదలకు అండగా నిలిచాడని, అయన మహోన్నతమైన ఆశయాలను కొనసాగించేలా ట్రస్టు సభ్యులు కృషి చేయాలని సూచించారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు నయీమ్ ఖురేషి, అబిద్, అజీజ్, జమీల్, సిపిఐ నాయకులు బోయిన విజయ్ కుమార్, పల్నాటి ప్రశాంత్ తదితరులున్నారు.

# ప్రభుత్వ బడులలోనే మెరుగైన విద్య: పరుచూరి హరిత

**అశ్వారావుపేట టౌన్ జూన్ 6 -నవభూమి:** ప్రభుత్వ బడులలోనే నైపుణ్యాలు సాధించే మెరుగైన విద్య అందుతుందని కాంప్లెక్సు రపధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత అన్నారు. అశ్వారావుపేట కాంప్లెక్సు పరిధిలోని వివిధ పాఠశాలల్లో బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు నిర్వహించారు. నెహ్రూనగర్ ప్రాథమిక పాఠశాలలో హెచ్యం. బేబిపద్మ అధ్యక్షతన జరిగిన గ్రామసభకుముఖ్య అతిధిగా విచ్చేసిన కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు హరిత మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా సకల సౌకర్యాలతో బలోపేతం చేసిందని అత్యంత ఖరీదైన డిజిటల్ విద్యాబోధన జరుగుతుందని ,సుశిక్షితులైన ఉపాధ్యాయులచే ఆంగ్ల ,తెలుగు మాద్యమాలలో బోధన,మధ్యాహ్నభోజనం ఉచిత పాఠ్యపుస్తకాలు,రాగిజావ, కంప్యూటర్ విద్య వంటి అవకాశాలు కల్పిస్తుందని ప్రతి తరగతిగదిలో విద్యార్థులకు అనువైన సౌకర్యాలు కల్పించిందని డబ్బులు వెచ్చించి ప్రయివేటు పాఠశాలలకు పంపవద్దని డబ్బులు ఉన్నత చదువులకు వినియోగించుకోవచ్చునని తల్లిదండ్రులకు గ్రామసభసబ్యులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పాధ్యాయులు యామిని,జ్యోతి, అమ్మ ఆదర్శ పాఠశాల వి.ఒ కనకమహాలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, మహిళా సమాఖ్య సభ్యులు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల సి.ఆర్.పి ప్రభాకరాచార్యులు, ఐ.ఇ.ఆర్.పి రామారావు తదితరులు పాల్గొన్నారు.

